# ఈ-పాస్‌తో రేషన్ కార్డుదారుకు లబ్ధి

## జిల్లా సంయుక్త పాలనాధికారి శ్రీధర్

**కలెక్టరేట్:** పౌర సరఫరాల శాఖలో ఈ-పాస్ విధానం అమలు ద్వారా ప్రతి రేషన్ కార్డుదారునికి లబ్ధి చేకూరుతుందని జిల్లా సంయుక్త పాలనాధికారి శ్రీధర్ అన్నారు. నగరంలోని రెవెన్యూ కల్యాణ మండపంలో గురువారం డివిజన్ల వారీగా రేషన్ డీలర్లకు ఈ-పాస్ విధానంపై అవగాహన, శిక్షణ కార్యక్రమం జరిగింది. జేసీ శ్రీధర్ మాట్లాడుతూ.. పౌర సరఫరాల శాఖను ప్రభుత్వం పూర్తిగా ప్రక్షాళన చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు. ఈ-పాస్ విధానం ద్వారా పారదర్శకత పెరుగుతుందని, అక్రమాలు పూర్తిగా తగ్గుతాయని పేర్కొన్నారు. ప్రతి డీలరు నూతన విధానం గురించి తెలుసుకోవాలని, ఈ-పాస్ వినియోగం, పనితీరును సిబ్బంది వివరిస్తారన్నారు. నూతన విధానంతో డీలర్లు నష్టపోకుండా చూసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. పింఛన్ల పంపిణీ తదితర సేవలను డీలర్ల ద్వారా ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం యోచిస్తోందన్నారు. ఈ నెలాఖరుకు ఎంపిక చేసిన రేషన్ డిపోల్లో ఈ-పాస్ విధానం అమలు చేస్తారన్నారు. గోదాముల నుంచి చౌకడిపోకు సరకులు రవాణా చేసే క్రమంలోనూ ఎటువంటి లోపాలు జరగకుండా జీపీఎస్, జియో టాగింగ్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నట్లు చెప్పారు. జిల్లా పౌరసరఫరాల అధికారి చిట్టిబాబు, ఈపాస్ విధానం సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న జేసీ శ్రీధర్